

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 330 | పేజీలు - 08 | వెల - 05/- | శుక్రవారం 27-11-2026

రేవంత్‌రెడ్డి 100 శాతం ఓడిపోతారు: ఈటల



వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి 100 శాతం ఓడిపోతారన్న ఈటల రాజేందర్

కాంగ్రెస్‌కు 90 శాతం సీట్లు వస్తాయనడం కేవలం భ్రమేనని వ్యాఖ్య

గత కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్న

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భ్రమల్లో బతుకుతున్నారని, రాబోయే ఎన్నికల్లో ఆయన వంద శాతం ఓడిపోవడం ఖాయమని బీజేపీ ఎంపీ ఈటల

2

నవంబరు 30 నుంచి పార్లమెంట్ భేటీ

కేంద్రం సడెన్ డెసిషన్.. కీలక బిల్లులపై ఉత్కంఠ!

నవంబరు 30న లోక్‌సభ, డిసెంబరు 2న రాజ్యసభ పునఃప్రారంభం

అత్యవసర ప్రభుత్వ వ్యవహారాల కోసం డిసెంబరు 3 వరకు భేటీలు

ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మంత్రి కిరణ్ రిజిజు

వర్షాకాల సమావేశాల



2

స్థానిక ఎన్నికల్లో ఓటర్లకు విశేష స్పందన

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 45 శాతానికి పైగా పోలింగ్ నమోదు

ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేలా పటిష్ట చర్యలు

పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా



2

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు, ఫేజ్-1 గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోందని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.

గురువారం విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి ఎన్నికల నిర్వహణపై, క్షేత్రస్థాయిలో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరు రవీంద్ర భారతి స్కూల్, విజ్ఞాన విహార్



2

తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ హవా!

● ఏపీ తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ మద్దతుదారుల జోరు ● రాష్ట్రవ్యాప్తంగా 74.67 శాతం మేర భారీగా నమోదైన పోలింగ్ ● అత్యధికంగా ఏలూరులో 84.83 శాతం, విజయనగరంలో 83.33 శాతం నమోదు ● అన్నమయ్య, చిత్తూరు, సత్యసాయి సహా పలు జిల్లాల్లో టీడీపీ అభ్యర్థుల హవా ● కనగానపల్లి మండలం నరసంపల్లెలో బ్యాలెట్ బాక్స్‌లో సిరా పోయడంతో రీపోలింగ్

ఏపీలో గురువారం జరిగిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార టీడీపీ బలపరిచిన అభ్యర్థులు ప్రభంజనం సృష్టిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోని పల్లెల్లో టీడీపీ జెండా రెపరెపలాడుతోంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు ఉత్సాహంగా సాగగా, మధ్యాహ్నం 2 గంటల నుంచి చేపట్టిన ఓట్ల లెక్కింపులో తొలి రౌండ్ల నుంచే కూటమి మద్దతుదారులు స్పష్టమైన ఆధిక్యం కనబరిచారు. సాయంత్రం వేళకు అందిన అనధికారిక ఫలితాల ప్రకారం మెజారిటీ స్థానాల్లో టీడీపీ మద్దతుదారులే సర్పంచ్ పీఠాలను కైవసం చేసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 74.67 శాతం మేర భారీ పోలింగ్ నమోదైంది. అత్యధికంగా ఏలూరు జిల్లాలో 84.83 శాతం,


ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి!

డబ్బు తీసుకోకుండా ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి

- మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగం
- ఓటు వేస్తేనే నాయకులను ప్రశ్నించే నైతిక హక్కు ఉంటుందన్న ముఖ్యమంత్రి
- రాష్ట్రంలో రెండో విడత పురపాలక, తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన కుటుంబ సభ్యులు మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అమరావతి సమీపంలోని ఉండవల్లిలో ఉన్న ఎంపీయూపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, కుమారుడు, మంత్రి నారా లోకేశ్, కోడలు నారా బ్రాహ్మణి తమ ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. బాధ్యత గల ప్రతి పౌరుడూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన నాయకులను ఎన్నుకుంటేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఓటు వేసినప్పుడే ప్రజలకు ఎన్నుకున్న ప్రతినిధులను ప్రశ్నించే నైతిక హక్కు లభిస్తుందని స్పష్టం చేశారు.

తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్



మిగతా 2లో

శ్రీవారికి 121 కిలోల స్వర్ణాభరణాల విరాళం

● తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారు ఆభరణాల విరాళం ● చెన్నైకి చెందిన పారిశ్రామికవేత్త వర్ధమాన్ జైన్ భారీ కానుక ● విరాళం విలువ సుమారు రూ. 206 కోట్లుగా అంచనా



2



గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి ఆదర్శం
- 16 ఎకరాల్లో సేవాలాల్ ఆలయ నిర్మాణం
- అచ్చంపేట అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం
- డిండి ప్రాజెక్టు నీటిని అందించే బాధ్యత ప్రభుత్వానిదే

నాగర్‌కర్నూల్: రాష్ట్రంలోని బంజారా, ఆదివాసీ వర్గాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్న సంకల్పంతోనే సంక్షేమ పథకాల్లో వారికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం మద్దిమడుగులో రూ.38 కోట్లతో నిర్మించనున్న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయం, విగ్రహ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. మద్దిమడుగు చేరుకున్న ముఖ్యమంత్రి తొలుత శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.71 కోట్లతో చేపట్టనున్న మూడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో సంత్ శ్రీ సేవాలాల్ విగ్రహ నిర్మాణంతో పాటు

మిగతాది 2లో



2

ఆళ్లగడ్డ మండలంలో పోలింగ్ స్టేషన్ వద్ద రచ్చ..

- ఆళ్లగడ్డ మండలం జమ్ములదిన్నెలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ
- రిగ్గింగ్ ఆరోపణల నేపథ్యంలో తాత్కాలికంగా పోలింగ్ నిలిపివేసిన అధికారులు
- కర్నూలు జిల్లా నాగనాథనహళ్లిలో ఇరువర్గాల వాగ్వాదం


నంద్యాల, కర్నూలు జిల్లాల్లో పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కొన్ని చోట్ల తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం జమ్ములదిన్నెలోని పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ, వైసీపీ

మంగళగిరిలో ఓటు

హక్కు వినియోగించుకున్న డిప్యూటీ సీఎం

- సామాన్య ఓటరులా క్యూలో నిల్చొని ఓటేసిన డిప్యూటీ సీఎం
- కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్‌కు ఇదే తొలి ఎన్నికలు
- పోలింగ్ కేంద్రం వద్ద భారీగా చేరిన జనసేన కార్యకర్తలు, అభిమానులు

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న తొలి దశ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా, కొత్తగా ఏర్పాటైన మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన ఓటు వేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎంఎస్ఎస్ నగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 34/3 నంబర్ పోలింగ్ కేంద్రానికి చేరుకున్న పవన్, సామాన్య ఓటరులా క్యూలైన్‌లో నిల్చొని తన ఓటు వేశారు. ఆయన రాకతో పోలింగ్ కేంద్రం వద్దకు పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు



మిగతాది 2లో

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్ల నుంచి విశేష స్పందన

గురువారం విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి ఎన్నికల నిర్వహణపై, క్షేత్రస్థాయిలో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరు రవీంద్ర భారతి స్కూల్, విజ్ఞాన విహార్ సందర్శించిన అనంతరం మీడియా తో మాట్లాడుతూ, ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలంలోని ఎనికేపాడు గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాలను సందర్శించానన్నారు. రాష్ట్రంలో ఫేజ్-1 గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై కమిషనర్, పంచాయతీరాజ్ శాఖ నుంచి, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలపై కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు అందుతున్నాయని పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలో పోలింగ్ నిర్వహణ, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, పోలింగ్ ఏజెంట్లకు ఎదురవుతున్న సమస్యలు, ఎన్నికల సిబ్బంది విధుల నిర్వహణను స్వయంగా పరిశీలించేందుకు పోలింగ్ కేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని రవీంద్ర భారతి స్కూల్ లో పోలింగ్ కేంద్రాన్ని, ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలంలోని ఎనికేపాడు గ్రామ పంచాయతీ లోని విజ్ఞాన విహార్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించినట్లు వివరించారు.

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు, పోలింగ్ ఏజెంట్లు, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బందితో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నామని, ఎలాంటి ఇబ్బందులు లేదా ఫిర్యాదులు లేవని వారు వెల్లడించినట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు స్వేచ్ఛగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారని, ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని పేర్కొన్నారు.

ఉదయం 9 గంటల సమయానికి పట్టణ స్థానిక సంస్థల పరిధిలో సుమారు 13 శాతం పోలింగ్ నమోదైందని, విజయవాడ రూరల్ మండలంలోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పరిశీలన సమయానికి 45 శాతానికి పైగా పోలింగ్ నమోదైనట్లు తెలిపారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ మధ్యాహ్నం 1 గంటకు ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సంబంధిత గ్రామ పంచాయతీ భవనాలకు తరలించి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తారని తెలిపారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల కౌంటింగ్‌ను అదే రోజు సాయంత్రంలోగా పూర్తి చేసి ఫలితాలు ప్రకటించేలా జిల్లా కలెక్టర్లకు తగిన మార్గదర్శకాలు ఇచ్చినట్లు వెల్లడించారు. పంచాయతీ కౌంటింగ్ సాయంత్రంలోగా పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారని తెలిపారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్ల నుంచి మంచి స్పందన కనిపిస్తోందని, చెన్నైలో పనిచేస్తున్న ఒక మహిళా ఐటీ ఉద్యోగి ప్రత్యేకంగా స్వగ్రామానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు కూడా ఉదయమే తమ స్వగ్రామాలకు వెళ్లి ఓటు వేస్తున్నారని, ఇది ప్రజల్లో ప్రజాస్వామ్య ప్రక్రియ పట్ల ఉన్న ఆసక్తి, బాధ్యతకు నిదర్శనమని అన్నారు. 2021 లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సుమారు 81 శాతం పోలింగ్ నమోదైందని, ఈసారి కూడా ఓటింగ్ శాతం పెరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

గత 2021 జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో సుమారు 60 శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి సుమారు 70 శాతం నమోదైందని, గతంతో పోలిస్తే దాదాపు 10 శాతం పెరుగుదల కనిపించిందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అందుతున్న సమాచారం ప్రకారం ఎన్నికలు సాధారణంగా ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని తెలిపారు. సంబంధిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను పంపించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా, ప్రతి ఓటరుకు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం కల్పించాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా కోరారు.

శ్రీవారికి 121 కిలోల స్వర్ణాభరణాల విరాళం

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి ఓ భక్తుడు భారీ



స్థాయిలో బంగారు ఆభరణాలను విరాళంగా సమర్పించారు. చెన్నైకి చెందిన పారిశ్రామికవేత్త వర్ధమాన్ జైన్, సుమారు రూ. 206 కోట్ల విలువైన 121 కిలోల స్వర్ణాభరణాలను శ్రీవారికి కానుకగా అందించారు. నేడు తిరుమలలో జరిగిన ఈ



చారిత్రాత్మక అప్పగింత కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరయ్యారు.

ఈ విరాళం వివరాలను పరిశీలిస్తే, 106 కిలోల బంగారంతో స్వామివారి అలంకరణ కోసం వజ్రాలు, రత్నాలు పొదిగిన పాదకవచాలు, కౌస్తుభం, నాగాభరణాలు వంటివి ఉన్నాయి. మిగిలిన 15 కిలోల బంగారంతో పద్మావతి అమ్మవారికి బంగారు వస్త్రాన్ని రూపొందించారు. సీఎం చంద్రబాబు సమక్షంలోనే టీటీడీ అధికారులకు వర్ధమాన్ జైన్ ఈ ఆభరణాలను అధికారికంగా అందజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. భక్తుడి విరాళం ఒక చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. తరతరాలుగా భక్తులు స్వామివారిపై చూపిస్తున్న అచంచల భక్తికి, విశ్వాసానికి ఈ కానుక నిదర్శనమని అన్నారు. తిరుమలలో లభించే దివ్యానుభూతి ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. అనంతరం చంద్రబాబు తన అర్ధాంగి భువనేశ్వరితో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు.

గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మద్దిమడుగు చేరుకున్న ముఖ్యమంత్రి తొలుత శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి



ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.71 కోట్లతో చేపట్టనున్న మూడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో సంత్ శ్రీ సేవాలాల్ విగ్రహ నిర్మాణంతో పాటు శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో రూ.15 కోట్లతో నిర్మించనున్న హరిత హోటల్ భవనం, రూ.18 కోట్లతో చేపట్టనున్న ఆలయ అభివృద్ధి పనులు ఉన్నాయి.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసిన 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో ఎస్సీ, ఎస్టీలకు దాదాపు 45 శాతం కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 3.48 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం అందిస్తుండగా, లంబాడ, ఆదివాసీ వర్గాలు అధికంగా లబ్ధి పొందుతున్నాయని చెప్పారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల లక్ష్యం కూడా గిరిజన, ఆదివాసీ వర్గాల అభివృద్ధేనని పేర్కొన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప ఆదర్శమూర్తి అని సీఎం అన్నారు. శాంతియుతంగా జీవించడం, హింసకు దూరంగా ఉండటం, మాంసాహారం, మద్యానికి దూరంగా ఉండటం, పేదలకు సేవ చేయడం, సమాజానికి ఆదర్శంగా నిలవడం వంటి విలువలను ఆయన బోధించారని తెలిపారు.

లంబాడీల ఆత్మగౌరవాన్ని కాపాడాలన్న సంకల్పంతో జైపాల్‌రెడ్డి చొరవతో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1976లో లంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చారని సీఎం పేర్కొన్నారు. ఎస్టీ రిజర్వేషన్ల కారణంగా పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, రాష్ట్ర, కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులుగా రాణిస్తున్నారని తెలిపారు.

భూమిలేని, వలసలు వెళ్లే గిరిజనులకు అసైన్మెంట్ పట్టాలు, పోడు భూముల పట్టాలు అందించామని సీఎం చెప్పారు. గతంలో ఇందిరాగాంధీ గిరిజనులకు 10 నుంచి 12 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

తాను కొండారెడ్డిపల్లికి చెందినవాడినని, అచ్చంపేట ప్రాంతం నల్లమల బిడ్డనని చెప్పుకోవడం గర్వంగా ఉంటుందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాంత ప్రజల్లో కష్టపడే తత్వం, పోరాడి నిలబడే ధైర్యం, మాట ఇస్తే మట్టిలో కలిసైనా నిలబెట్టుకునే నిబద్ధత ఉందని పేర్కొన్నారు.మద్దిమడుగులో 16 ఎకరాల్లో సంత్ సేవాలాల్ ఆలయాన్ని నిర్మిస్తున్నామని, మరో నాలుగు ఎకరాలను సేకరించి ఆలయాన్ని మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. అచ్చంపేటలో బ్రిడ్జి, లిఫ్ట్ పనులతో పాటు మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిండి ప్రాజెక్టు నుంచి నీటిని అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నవంబరు 30 నుంచి పార్లమెంట్ భేటీ

పార్లమెంటు ఉభయ సభలు నవంబరు 30 నుంచి అత్యవసర శాసన కార్యకలాపాల నిమిత్తం కొన్ని



రోజుల పాటు సమావేశం కానున్నాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్‌ను, రాజ్యసభ ఛైర్మన్‌ను కేంద్ర ప్రభుత్వం కోరినట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. లోక్‌సభ నవంబరు 30న (సోమవారం), రాజ్యసభ డిసెంబరు 2న (బుధవారం) ప్రారంభమై.. ప్రభుత్వ వ్యవహారాల అత్యవసర పరిస్థితిని బట్టి డిసెంబరు 3న ముగిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆగస్టులో నిరవధికంగా వాయిదా పడిన వర్షాకాల సమావేశాలు లాంఛనంగా ముగియలేదు. దీంతో ఆ సమావేశాల పొడిగింపుగానే ఈ స్వల్పకాలిక భేటీలు జరగనున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కొత్త సెషన్‌కు 14 రోజుల ముందస్తు నోటీసు అవసరం కాగా.. కొనసాగుతున్న సెషన్ పొడిగింపునకు రెండు రోజుల నోటీసు సరిపోతుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ప్రత్యేకంగా శీతాకాల సమావేశాలు నిర్వహిస్తారా? లేదా? అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. కేవలం నాలుగైదు రోజుల వ్యవధిలోనే ఈ సమావేశాలు ముగియనుండటంతో, ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లులపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభ స్థానాల సంఖ్యను 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచే పునర్విభజన (డీలిమిటేషన్), పార్లమెంట్-శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు వంటి కీలక అంశాలు ఈ సమావేశాల ఎజెండాలో ఉండే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ రాజ్యాంగ సవరణలకు ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం కానుంది. సమావేశాల సన్నాహాలు పూర్తి చేసి అందుబాటులో ఉండాలని మంత్రులను ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించిన మరుసటి రోజే ఈ ప్రకటన రావడం గమనార్హం.

మంగళగిరిలో ఓటు హక్కు వినియోగించుకున్న డిప్యూటీ సీఎం

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలలో ఏర్పాటు చేసిన 34/3 నంబర్ పోలింగ్ కేంద్రానికి చేరుకున్న పవన్, సామాన్య ఓటరులా క్యూలైన్‌లో నిల్చొని తన ఓటు వేశారు. ఆయన రాకతో పోలింగ్ కేంద్రం వద్దకు పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు తరలివచ్చారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఓటు వేసిన అనంతరం పవన్ కల్యాణ్ తన వేలికి ఉన్న సిరా గుర్తును మీడియాకు చూపించారు. రాష్ట్ర రాజధాని అమరావతికి ముఖద్వారంగా ఉన్న మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. నేడు రాష్ట్రవ్యాప్తంగా పలు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు మొదటి విడత పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే.

ఆళ్లగడ్డ మండలంలో పోలింగ్ స్టేషన్ వద్ద రచ్చ..

(మొదటి పేజీ తరువాయి)

చోటుచేసుకున్నాయి. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం జమ్ములదిన్నెలోని పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ, వైసీపీ వర్గాలు పరస్పరం దాడులకు దిగడంతో ఎన్నికల అధికారులు పోలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. జమ్ములదిన్నె గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో వైసీపీ మద్దతుదారులు రిగ్గింగ్‌కు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ టీడీపీ మద్దతుదారులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మొదలైన వివాదం తీవ్ర స్థాయికి చేరింది. ఇరుపక్షాల వారు ఒకరిపై ఒకరు కారంపొడి చల్లుకుంటూ ఘర్షణకు దిగారు. పోలింగ్ కేంద్రం వద్దే ఈ దాడి జరగడంతో అక్కడ తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. శాంతిభద్రతలకు విఘాతం కలగడంతో అప్రమత్తమైన ఎన్నికల అధికారులు వెంటనే ఓటింగ్ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు, కర్నూలు జిల్లా ఆదోని మండలం నాగనాథనహళ్లి గ్రామంలోనూ ఎన్నికల వేళ స్వల్ప ఉద్రిక్తత తలెత్తింది. ఓటర్లను వైసీపీ నాయకులు ప్రలోభపెడుతున్నారని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈ అంశంపై ఇరు పార్టీల నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొనడంతో పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చే చర్యలు చేపట్టారు. ప్రస్తుతం అధికారులు పరిస్థితులను సమీక్షిస్తున్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి

(మొదటి పేజీ తరువాయి)





బాధ్యత గల ప్రతి పౌరుడూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన నాయకులను ఎన్నుకుంటేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఓటు వేసినప్పుడే ప్రజలకు ఎన్నుకున్న ప్రతినిధులను ప్రశ్నించే నైతిక హక్కు లభిస్తుందని స్పష్టం చేశారు. ఓటర్లు డబ్బుకు ఆశపడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రెండో విడత పురపాలక ఎన్నికల్లో భాగంగా నేడు శ్రీకాకుళం, రాజమండ్రి, కాకినాడ, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్లకు పోలింగ్ జరుగుతోంది. ఇదే సమయంలో 26 జిల్లాల్లో వేలాది గ్రామ పంచాయతీలకు తొలి విడత ఎన్నికలు కూడా నిర్వహిస్తున్నారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల దశల్లో అధికార టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మంచి ఫలితాలు సాధించిన విషయం తెలిసిందే.

తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ హవా

(మొదటి పేజీ తరువాయి)

శాతం, విజయనగరంలో 83.33 శాతం, చిత్తూరులో 83.29 శాతం మంది ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు. రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు దాదాపు అన్ని జిల్లాల్లోనూ టీడీపీ మద్దతుదారులు విజయాలు నమోదు చేస్తున్నారు. ముఖ్యంగా అన్నమయ్య, చిత్తూరు, సత్యసాయి జిల్లాల్లో ఏకపక్ష ఫలితాలు వెలువడగా.. అన్నమయ్య జిల్లాలో టీడీపీ బలపరిచిన అభ్యర్థులు రికార్డు స్థాయిలో గెలుపొందుతున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం బియ్యపు తిప్పలో రీకౌంటింగ్ తర్వాత కూటమి అభ్యర్థి ఒక్క ఓటు తేడాతో విజయం సాధించడం ఆసక్తి రేపింది. పోలింగ్ కేంద్రాల వద్ద కొన్నిచోట్ల ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం నరసంపల్లెలో బ్యాలెట్ బాక్స్‌లో సిరా పోసిన ఘటనలో కలెక్టర్ రీపోలింగ్‌కు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా శెట్టిపల్లిలో కొందరు నిరసనకారులు పోలీసు వాహనంపైకి ఎక్కి ఆందోళన చేపట్టగా, కర్నూలు జిల్లా మండగిరిలో ఘర్షణ వాతావరణం నెలకొంది. అయితే పోలీసులు వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారు. రాత్రి పొద్దుపోయే వరకు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగనుంది.ం

రేవంత్‌రెడ్డి 100 శాతం ఓడిపోతారు: ఈటల

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భ్రమల్లో బతుకుతున్నారని, రాబోయే ఎన్నికల్లో ఆయన వంద శాతం ఓడిపోవడం ఖాయమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఈరోజు కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో పర్యటించిన ఆయన పలు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో 90 శాతం సీట్లు వస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి భ్రమపడుతున్నారని ఈటల ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించారని ఆయన ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాబోయే 10 నుంచి 15 ఏళ్ల దాకా కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని ఆ పార్టీ కార్యకర్తలే స్వయంగా చెప్పుకుంటున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఈటల ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకుందో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రకటనలకే పరిమితం కాకుండా ప్రజల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

తిరుమల శ్రీవారికి బంగారు కానుకలు..

జాబితాలో ఏమున్నాయంటే?...

(మొదటి పేజీ తరువాయి)

కలియుగ వైకుంఠనాథుడు, తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారికి చెన్నైకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత వర్ధమాన్ జైన్, ఆయన సతీమణి రాధికా జైన్ సమర్పించిన 121 కిలోల స్వర్ణాభరణాల సమర్పణ తిరుమల చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయంగా నిలిచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతుల చేతుల మీదుగా టీటీడీకి అందిన ఈ కానుకల్లో స్వామివారికి కిరీటం మొదలుకొని పాదపద్మాల వరకు అలంకరించే 46 రకాల విశిష్ట ఆభరణాలు (106 కేజీలు), అలాగే తిరుచానూరు పద్మావతి అమ్మవారికి సమర్పించిన బంగారు చీర (15 కేజీలు) ఉన్నాయి.

చాబోలు గ్రామంలో మంత్రి తనయుడి పర్యటనపై వివాదం.

అనుమతులు లేకుండా గ్రామంలో పర్యటిస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారంటూ ఆరోపణలు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. చాబోలు గ్రామంలో ఎన్నికల నేపథ్యంలో రాజకీయ



ఉద్రిక్తతలకు తావిచ్చే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికంగా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తనయుడు ఫిరోజ్ ఎలాంటి అనుమతులు లేకుండానే గ్రామంలో పర్యటిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా, ఆయన పర్యటనతో గ్రామంలో భయానక వాతావరణం సృష్టించే పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. అధికారంలో ఉన్నవారికి ఒక నిబంధన, ప్రతిపక్షాలకు మరో నిబంధన ఉండకూడదు. ఎన్నికల నియమావళి అందరికీ సమానంగా వర్తించాలి. అనుమతులు లేకుండా గ్రామంలో పర్యటిస్తున్నారనే ఆరోపణలపై ఎన్నికల అధికారులు, పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని, నిబంధనల ఉల్లంఘన జరిగితే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్యవాదులు డిమాండ్ చేస్తున్నారు.

ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి.. భయాందోళనలకు తావులేకుండా ఓటర్లు తమ స్వేచ్ఛను వినియోగించుకునే వాతావరణం కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

మాయలూరు గ్రామంలో తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలం మాయలూరు



గ్రామంలో జరుగుతున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి ఎన్నికల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అలాగే శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి.

చాబోలు ఎన్నికల కేంద్రం వద్ద ఓటర్లకు మంత్రి తనయుడు ఎన్.ఎం.డీ ఫిరోజ్ విజ్ఞప్తి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని,ప్రతి



ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని మంత్రి తనయుడు ఎన్ఎండీ ఫిరోజ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.చాబోలు గ్రామంలోని ఎన్నికల కేంద్రాన్ని సందర్శించిన ఆయన ఓటర్లతో మాట్లాడి ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు.

ఈ సందర్భంగా ఎన్.ఎం.డీ ఫిరోజ్ మీడియాతో మాట్లాడుతూ..ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు కీలకమైనవని,ప్రజలు తమకు నచ్చిన నాయకత్వాన్ని ఎన్నుకునేందుకు ఓటు ఒక శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు.

ఎలాంటి ప్రలోభాలకు,ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా,ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ముఖ్యంగా యువత,మహిళలు,వృద్ధులు ఎన్నికల్లో చురుగ్గా పాల్గొని ప్రజాస్వామ్య బలోపేతానికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు.

ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు వేసేందుకు బారులు తీరడం సంతోషకరమని ఆయన అన్నారు.

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా,సజావుగా సాగేందుకు ఓటర్లు,అధికారులు సహకరించాలని ఎన్.ఎం.డీ ఫిరోజ్ కోరారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవిస్తూ, పౌరులుగా మన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలి.

-రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వాన్ని పరిరక్షించాలి.

-రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌తో పాటు రాజ్యాంగ రూపకల్పనలో భాగస్వాములైన మహనీయుల సేవలను స్మరించుకోవాలి.

-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులను గౌరవిస్తూ, రాజ్యాంగం నిర్దేశించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గురువారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ జి. సూరజ్ ధనుంజయ్, డీఆర్ఓ రామునాయక్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను సామూహికంగా చదివి, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, పౌర బాధ్యతలను పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారతదేశం విభిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు, మతాలు, కులాలు, ప్రాంతాలతో కూడిన వైవిధ్యభరితమైన దేశమని, ఇంతటి వైవిధ్యం కలిగిన దేశ ప్రజలందరినీ ఐక్యంగా నడిపిస్తూ, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించే దిశగా భారత రాజ్యాంగం రూపుదిద్దుకుందని తెలిపారు. దేశంలోని ప్రతి పౌరుడి ఆకాంక్షలకు ప్రతిబింబంగా, ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదిగా రాజ్యాంగం నిలిచిందన్నారు.

రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని పేర్కొంటూ, ఆయన అధ్యక్షతన పనిచేసిన ముసాయిదా కమిటీలో సభ్యులుగా ఉండి, రాజ్యాంగ నిర్మాణంలో విశేష కృషి చేసిన ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, కె.ఎం. మున్షీ, సయ్యద్ మొహమ్మద్ సాదుల్లా, బి.ఎల్. మిట్టర్, డి.పి. ఖైతాన్ తదితర మహనీయుల సేవలు చిరస్మరణీయమని తెలిపారు. రాజ్యాంగం కేవలం ఆర్టికల్స్, షెడ్యూళ్లు, చట్టపరమైన నిబంధనల



సమాహారం మాత్రమే కాదని, సమాజంలోని చివరి వ్యక్తికి కూడా న్యాయం, సమాన అవకాశాలు, అభివృద్ధి ఫలాలు అందించేందుకు మార్గనిర్దేశం చేసే మహోన్నత పత్రం అని వివరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవడంతో పాటు, ఇతరుల హక్కులను గౌరవించడం, చట్టాలను పాటించడం, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడం ప్రతి పౌరుడి కర్తవ్యమని స్పష్టం చేశారు.

భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26న రాజ్యాంగ సభ ఆమోదించిందని, 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చిందని తెలిపారు. ఈ రెండు చారిత్రాత్మక తేదీలు భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో ఎంతో ప్రాముఖ్యత కలిగినవని పేర్కొన్నారు. రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన సార్వభౌమత్వం, సామ్యవాదం, లౌకికవాదం, ప్రజాస్వామ్యం, గణతంత్రం, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని ఆచరణలో పెట్టాలని సూచించారు. వ్యక్తిగత గౌరవాన్ని కాపాడుకుంటూనే దేశ ఐక్యత, సమగ్రతను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేవలం చట్టాలను పాటించే పౌరులుగా మాత్రమే కాకుండా, సమాజంలో జరిగే పరిణామాలపై అవగాహన కలిగి, అవసరమైన సందర్భాల్లో తమ అభిప్రాయాలను బాధ్యతాయుతంగా వ్యక్తం చేసే చైతన్యవంతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జి. సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ... రాజ్యాంగ పీఠిక అనేది రాజ్యాంగం యొక్క ప్రాథమిక ఆశయాలు, లక్ష్యాలు, దిశానిర్దేశాన్ని తెలియజేసే కీలకమైన భాగమని వివరించారు. ప్రభుత్వ విధానాలు, చట్టాలు రూపొందించేటప్పుడు వాటి అంతిమ లక్ష్యం ఏమిటి, సమాజానికి ఎలాంటి ప్రయోజనం చేకూరాలి అనే విషయాలను పీఠిక స్పష్టం చేస్తుందన్నారు. రాజ్యాంగ పీఠికలోని "మేము, భారత ప్రజలు" అనే పదాలు దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగంపై ఉన్న బాధ్యతను గుర్తుచేస్తాయని పేర్కొన్నారు. రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు చట్టాలు, ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. రోజువారీ జీవితంలో మన పనులకు ముందస్తు ప్రణాళిక రూపొందించుకున్నట్లే, దేశ అభివృద్ధి, సమాజ సంక్షేమం కోసం రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాలను నిరంతరం గుర్తుంచుకుని పనిచేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేసుకోవడమే కాకుండా, గతంలో సాధించిన పురోగతిని సమీక్షించుకుంటూ, ఇంకా సాధించాల్సిన లక్ష్యాల దిశగా నూతన సంకల్పంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్ఓతో పాటు వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తులతో అభ్యర్థులు వినూత్న రీతిలో ప్రచారం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 26: బండి ఆత్మకూరులో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఇరువురు యువకులు వినూత్నమైన రీతిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయతీలో నలుగురు వ్యక్తులు ఎన్నికల బరిలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా ఇద్దరు యువకులు ఎన్నికల రంగంలో ప్రచారంలో మునిగితేలుతున్నారు. ప్రత్యేకించి తమకు కేటాయించిన గుర్తులను ఓటర్లకు కనపడేలా ప్రత్యక్షంగా గుర్తులను చూపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఫేస్బుక్ స్టార్ గా ప్రసిద్ధి పొందిన కుద్దూస్ ఖాన్ కు మంచం గుర్తు వచ్చింది. ప్రచారానికి పోయిన ప్రాంతంలో మంచం గుర్తును చూపిస్తూ తనకు ఓట్లు వేయమని అభ్యర్థిస్తున్నారు. మంచం ఉన్న ప్రదేశాల్లో ఏకంగా మంచాన్ని భుజానికి ఎత్తుకొని నా గుర్తు ఇది! దయచేసి మీరు మంచం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించి గ్రామంలో అభివృద్ధి పనులు చేసేందుకు నాకు అవకాశం కల్పించండి అంటూ ఓటర్లను ప్రాధేయ పడుతున్నాడు. మరో అభ్యర్థి ఇలియాస్ కు గంప గుర్తు వచ్చింది. ఏకంగా గంపను నెత్తిన పెట్టుకొని గ్రామంలో ప్రచారం చేస్తున్నారు. గ్రామంలో సమస్యల




పరిష్కార విషయంలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి తన వంతు కృషి చేయడం జరిగిందని ఓటర్లకు చెప్తున్నారు. ప్రజలు తనకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఒక్క రూపాయి జీతంతోనే పనిచేస్తానని పేర్కొంటున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు ఓట్ల కోసం ప్రజలకు నోట్లు పంచితే వాటిని తిరస్కరించి, వారిని నిలదీయమని చెప్తున్నారు. అభ్యర్థుల



ఇరువురు గుర్తులను పట్టుకొని ప్రచారం చేస్తున్న సంఘటనలు గ్రామంలో ప్రజలను విశేషంగా ఆకర్షిస్తూ ఉంది.

11 గ్రామపంచాయతీ లు టిడిపి కైవశం


దొర్నిపాడు నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్దొర్నిపాడు మండలంలో గల 11 గ్రామపంచాయతీలో టిడిపి ఆరు పంచాయతీ ఏకగ్రీవం చేసుకోగా మిగిలినఐదుగ్రామపంచాయతీ లలో జరిగిన పోటీ ఎన్నికల్లో ఐదింటిని టిడిపి కైవసం చేసుకుంది, మొత్తం 11 గ్రామపంచాయతీలో టిడిపి జెండాఎగిరింది, ఐదు గ్రామపంచాయతీలో ఘన విజయం సాధించిన అభ్యర్థులు బురారెడ్డి పల్లె సర్పంచిగా కాకర్ల యువరేఖ కు1087 కొండాపురం సర్పంచ్ గవిజయం సాధించడానికి ఆర్లగడ్డ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్తపల్లి సురేంద్ర కృషితోచెవ్వ శివారెడ్డి కి 170 ఓట్ల మెజారిటీ, ఉమాపతి నగర్ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడువంకాయలబాబు మద్దతుతోగుండు పాపలఅభ్యర్థి ముక్క మల్ల అపర్ణకు 349 మెజారిటీ, క్రిష్టిపాడు అభ్యర్థి భాగ్యమ్మకు 47 అర్జునపురం అభ్యర్థి బాల లింగమయ్యకు 64 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు మండలంలోని బురారెడ్డి పల్లె గ్రామపంచాయతీకి జరిగిన ఎన్నికలలోఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థిభారీమెజార్టీతో ఓడిపోగా రెబల్ టిడిపి అభ్యర్థి కి బిజెపి కూటమి మద్దతు తో గెలిచిన కాకర్ల యువ రేఖ పది వార్డులు సొంతం చేసుకొని 1087ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు విజయంసాధించిన యువరేఖకు గెలుపొందిన 10 మంది వార్డు సభ్యులకుబిజెపిజిల్లాఅధ్యక్షుడు అభిరుచిమధు అభినందనలు తెలిపారు



ఎవరికి వారే! యమునా తీరే!

నేటితో ప్రచారానికి తెర

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబరు 26: సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి ప్రచార పర్వానికి శుక్రవారం నాటికి తెర పడనుండడంతో ఆయా **ప్రచారం చేసుకుంటున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులందరూ ఎవరికి వారే! యమునా తీరే! అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు.**



గ్రామాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ప్రచారానికి దూకుడు పెంచారు.

బండి ఆత్మకూరు మండలంలో 20 గ్రామపంచాయతీలు ఉండగా ఒక్క సోమయాజుల పల్లె గ్రామపంచాయతీ మాత్రం ఏకగ్రీవంగా సర్పంచ్ పదవికి ఎన్నిక కాగా మిగతా 19 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు జరగనున్నాయి. గ్రామాలలో పార్టీలకు రహితంగా ఎన్నికలు జరుగుతున్నప్పటికీ, తెలుగుదేశం వైఎస్ఆర్ పార్టీల పేరిట అభ్యర్థులు రంగంలోకి దిగి

ప్రధానంగా సంత జూటూరు, పార్నపల్లె, లింగాపురం, ఈర్నపాడు ,కడమల కాల్వ గ్రామాలలో ఈ ఎన్నికలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు నువ్వా నేనా అన్న రీతిలో జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టి ఓట్లను దండుకునేందుకు రాజకీయ కుయుక్తులు పన్నుతున్నారు.

ఉదయం పూట టిఫన్లతో సరిపుచ్చి రాత్రి వేళల్లో మద్యం సీసాలు పంచుకుంటూ, ఓటర్లకు గాలం వేస్తున్నారు. గ్రామాలలో పోటీ చేస్తున్న చాలామంది అభ్యర్థులు రక్తసంబంధీకులు, బావ బామ్మర్దులు అయినప్పటికీ, ఈ సంబంధాలను రాజకీయాలతో ముడి పెట్టకుండా ప్రచారం చేసుకుంటున్నారు. బంధుత్వం బంధుత్వమే! రాజకీయం రాజకీయమే! అనుకుంటూ రంగంలోకి దిగిన అభ్యర్థులకు ఎన్నికలు మనస్పర్ధలకు దారి తీసే పరిస్థితులు కూడా నెలకొని ఉన్నాయి.

దిగజారి పోతున్న జనం

ఎన్నికలలో అభ్యర్థులు ఇచ్చే సొమ్ముకు ఆశపడి చాలామంది ప్రజలు దిగజారి పోతున్నారు. నాయకులు ఇచ్చే కాసింత సొమ్ముకు ఆశపడి ఐదేళ్ల భవిష్యత్తును నాయకుల చేతిలో పడవేస్తున్నారు. నాయకుడు ఇచ్చే సొమ్ముకు ఆశపడి , భవిష్యత్తులో వారిని ప్రశ్నించే హక్కులను కోల్పోతున్నారు. ప్రత్యేకించి యువకులు సైతం మద్యానికి అలవాటు పడిపోయి, తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. ఆ పార్టీ వాడు ఎంత ఇస్తాడు? అవతలి పార్టీ వాడు ఎంతఇస్తాడు అన్న ఆలోచనలలో మునిగితేలుతున్నారు. ఇలా నోట్లకు ఆశపడి ఓట్లను అమ్ముకుంటే భవిష్యత్తు అంధకారమే! నిజాయితీగా ఓట్లు వేసిన నాడు ప్రజలకు నాయకులను ప్రశ్నించే హక్కు వస్తుందన్న నగ్న సత్యాన్ని ప్రజలతోపాటు, ప్రధానంగా యువకులు ఈ విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాను.. బెడదల పద్మావతమ్మ

బనగానపల్లె,నవంబర్ 26,పల్లెవెలుగు పాతపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బెడదల పద్మావతమ్మ మాట్లాడుతూ ముఖ్యం గా పాతపాడు మేజర్ గ్రామపంచాయతీ అభ్యర్థిగా నన్ను వివరించారు. నవంబర్ 29 న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ





పద్మావతమ్మ గెలుపు కోసం పాతపాడు గ్రామం లోని అన్ని వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.బనగానపల్లె మండలంలోని పాతపాడు మేజర్ గ్రామపంచాయతీ వైఎస్ఆర్సిపి పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రముఖ పేరుగాంచిన వ్యాపారవేత్త నంది పైపుల బెడదల రామచంద్రారెడ్డి సతీమణి బెడదల పద్మావతమ్మ గురువారం పాతపాడు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు..ఈ సందర్భంగా బెడదల నిలబెట్టిన కాటసాని కుటుంబానికి ఎంతో రుణపడి ఉంటానని అన్నారు.అన్ని కాలనీలలో తమ ఎన్నికల గుర్తుగా కేటాయించిన మంచం గుర్తుపై తమ అమూల్యమైనటువంటి ఓటర్లు వేయించి గెలిపించాలని కోరారు. అవకాశం ఇచ్చి తనను లిపించినట్లయితే పాతపాడు మేజర్ గ్రామపంచాయతీ ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతామన్నారు. అలాగే వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు,ప్రజలకు కలిగిన ప్రయోజనాలను బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు.గత సర్పంచ్ హయాంలో గ్రామం అభివృద్ధి చెందిందని, గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థికి అడుగడుగునా ప్రజాస్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కత్తెర గుర్తుకు ఓటేసి మద్దేశ్వరిని గెలిపించండి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కే. మద్దేశ్వరిని కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి కాటసాని మాట్లాడుతూ, గతంలో ఎంపీటీసీ అభ్యర్థిని ఆశీర్వదించినట్లే ఇప్పుడు సర్పంచ్ అభ్యర్థిని కూడా గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, సూపర్ సిక్స్ హామీల పేరుతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ హయాంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా నేరుగా ఎరువులు అందించామని, నేడు యూరియా కోసం రైతులు క్యూలైన్లలో నిలబడటంతో పాటు టీడీపీ నాయకుల సిఫార్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నటేకూరు నుంచి బస్తిపాడు వరకు రహదారి నిర్మాణం సహా గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు తమ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు. గ్రామ అభివృద్ధి కొనసాగాలంటే మద్దేశ్వరిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాధమ్మ, నాయకులు ఈశ్వరయ్య, పెద్ద వెంకటేశ్వర్లు, నారాయణ, వంశీ రెడ్డి, రమేష్ రెడ్డి, ఏ. రాజు, లాలూ బాషా, కరీం మియ్య, జగదీష్, నక్క స్వామన్న, లక్ష్మన్న, చంద్రశేఖర్, ఎం. శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



మంచం గుర్తుకు ఓటేసి గెలిపించండి

అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ఉంటాం,,,,,
సర్పంచ్ అభ్యర్థి కే ,పద్మావతమ్మ

నందవరం మండలంలో టి. సోమలగురు గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కే. పద్మావతమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వెంకటేశ్వర రెడ్డి సతీమణి కే. పద్మావతమ్మ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తన భర్త వెంకటరామిరెడ్డి గత 15 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని నమ్ముకొని పార్టీ కోసం అనేక సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. తనకు కేటాయించిన మంచం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి ఇంటికి తాగునీరు అందించి నీటి సమస్య లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ ప్రజలందరూ మంచం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పద్మావతమ్మ విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో టి. సోమలగురు గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెల్లాపురి గ్రామంలో కౌంటింగ్ ప్రక్రియపై అనుమానాలు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. తెల్లాపురి గ్రామంలో ఓట్ల లెక్కింపు సందర్భంగా ఉద్రిక్తత





నెలకొంది. కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించాల్సిన కౌంటింగ్ ఏజెంట్‌ను పోలీసులు బయటకు పంపినట్లు సమాచారం. కౌంటింగ్ ఏజెంట్‌కు అనుమతి నిరాకరించడంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అవకతవకలు జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏజెంట్ సమక్షంలోనే ఓట్ల లెక్కింపు నిర్వహించాల్సి ఉండగా, ఆయనను బయటకు పంపడం పలు సందేహాలకు తావిస్తోంది. ప్రజాస్వామ్యంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, కౌంటింగ్ ఏజెంట్‌కు అనుమతి కల్పించి, ఓట్ల లెక్కింపు ప్రక్రియపై ప్రజలకు పూర్తి స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఆదరించండి

మహానంది, పల్లె వెలుగు సంక్షేమం, అభివృద్ధి అందించే కూటమి ప్రభుత్వాన్ని



ఆదరించాలని మహానంది దేవస్థానం చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో రెండవ రోజు సర్పంచ్ అభ్యర్థి నులక చందనం అంజనమ్మతో కలిసి మంచం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ పేద, మధ్యతరగతి ప్రజల కోసం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వారు ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంద్యాలలో రాజకీయ ఉద్రిక్తత.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి నివాసం వద్ద హైటెన్షన్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి కిషోర్ రెడ్డి నివాసం వద్ద హై



టెన్షన్ నెలకొంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించినప్పటికీ, రీ కౌంటింగ్ పేరుతో ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరుగుతున్నాయంటూ మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ఆందోళన వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి కిషోర్ రెడ్డి కి గ్రామాలకు వెళ్లేందుకు అనుమతించాలని పోలీసులను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి కోరుతున్నారు.
"గ్రామాలకు వెళ్లనివ్వండి.. ప్రజాస్వామ్యబద్ధంగా మా అభ్యర్థులకు అండగా నిలబడే అవకాశం ఇవ్వండి" అంటూ పోలీసులను మాజీ ఎమ్మెల్యే వేడుకుంటున్నారు.
ప్రతిపక్ష నాయకులపై ఆంక్షలు ఎందుకు? ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకకు సంకెళ్లు ఎందుకు.?శిల్పా రవి రెడ్డి నివాసం వద్ద కొనసాగుతున్న ఉత్కంఠ .

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

బనగానపల్లె, నవంబర్ 26, పల్లెవెలుగు బనగానపల్లె మండలం లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు గురువారం భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని అవుకు మెట్ట వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దస్తగిరి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ ప్రపంచంలోనే పవిత్రమైన గ్రంథం భారత రాజ్యాంగం అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి వ్యక్తి కి సమాన హక్కులు, స్వేచ్ఛ సమానత్వము, న్యాయము కల్పించబడ్డాయన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగము రచించడం జరిగిందన్నారు. అప్పటినుంచి ప్రతి ఏడాది నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవం గా భారతీయులందరూ జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి చిన్నయ్య ,మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

మహానంది, పల్లె వెలుగు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గాజులపల్లె



తెలుగుదేశం పార్టీ నేత, గోపవరం సింగిల్ విండో చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో రెండవ రోజు తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థి శీలం గంగాదేవికి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు.సర్పంచ్ అభ్యర్థితో పాటు, వార్డు సభ్యులను ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు శశికళ కొండారెడ్డి, పడకండ్ల నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, రాజశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 26 పల్లె వెలుగు ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ల మండలం



వీరారెడ్డిపల్లె గ్రామంలో గురువారం జరిగిన గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ప్రైమ్ 9 సంస్థ డైరెక్టర్ గోగిశెట్టి నరసింహారావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన స్వగ్రామమైన వీరారెడ్డిపల్లెలోని పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా గోగిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు అనేది ఒక ఆయుధం లాంటిదని, ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు.
ఆయన స్వగ్రామానికి రావడంతో గ్రామంలోని అభిమానుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

రాజ్యాంగం తోనే ప్రతి పౌరునికి సమాన హక్కు

బనగానపల్లె, నవంబర్ 26, పల్లెవెలుగు రాజ్యాంగం తోనే ప్రతి పౌరునికి సమాన హక్కు లభించిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి ప్రమీల పేర్కొన్నారు. గురువారం



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లో 77వ రాజ్యాంగ దినోత్సవాన్ని" సంవిధాన్ దివాస్" గా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నాడు రాజ్యాంగ సభ సభ్యులు భారత రాజ్యాంగాన్ని "సర్వసత్తాక ,సామ్యవాద ,లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర "రాజ్యాంగ నిర్మించడానికి, ప్రజలందరికీ స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం, ఆదర్శ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. రాజ్యాంగ పరిషత్తులో 1949 నవంబర్ 26న రాయడం పూర్తయిందని, మన భారత రాజ్యాంగాన్ని 1950 జనవరి 26న అమలులోనికి తెచ్చి గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు.మన రాజ్యాంగం నేడు ప్రపంచానికి ఆదర్శంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శివశంకర్ నాయక్ , రుషేశ్వరుడు, సుబ్బారాయుడు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



బనగానపల్లె, నవంబర్ 26, పల్లెవెలుగు బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని నందవరం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘం నాయకులు సుబ్బిశెట్టి బాలయ్య బీసీ సంఘం నాయకులు పి.బి. గణేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే పవిత్రమైన గ్రంథం భారత రాజ్యాంగం అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి వ్యక్తి కి సమాన హక్కులు, స్వేచ్ఛ సమానత్వము లభించిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగము రచించడం జరిగిందని అప్పటి నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవం గా భారతీయులందరూ జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చౌడయ్య, శిఖమణి, నాగేశ్వరరావు, బరిగెల శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు మహబూబ్ పీరా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు వెళ్లండి.. కూటమి సంక్షేమ పథకాలను వివరించండి

పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి -- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె, నవంబర్ 26,పల్లెవెలుగు



కోయిలకుంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంపై అభ్యర్థులు, నాయకులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజలను నేరుగా కలిసి ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి ఆదరాభిమానాలను పొందేలా ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని పేర్కొన్నారు.

సమన్వయంతో పనిచేయండి.. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగండి

నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా కృషి చేస్తూ, కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు.

ప్రతి పౌరుడు రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి

● రాజ్యాంగ విలువలతోనే ప్రజాస్వామ్యం బలోపేతం ● కలెక్టరేట్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం ● అధికారులతో ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ డా. ఏ. సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సమాజంలోని



ప్రతి పౌరుడు భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భారత రాజ్యాంగ పీఠికను చదివి, జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.
అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించిన భారత రాజ్యాంగం, 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందన్నారు. భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో ఈ రెండు తేదీలు ఎంతో చారిత్రాత్మకమైనవని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో డా. బి.ఆర్. అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని, ఆయన అధ్యక్షతన ముసాయిదా కమిటీ సభ్యులుగా పనిచేసిన ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, కె.ఎం. మున్షీ, సయ్యద్ మొహమ్మద్ సాదుల్లా, బి.ఎల్. మిట్టర్, డి.పి. ఖైతాన్ తదితరుల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు దేశ ప్రజలకు రాజ్యాంగమే అత్యున్నత గ్రంథమని కలెక్టర్ స్పష్టం చేశారు. పౌరుల మౌలిక హక్కులు, విధులు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించి ఆచరించినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడు తమ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. అంతకుముందు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో డీఆర్వో సి. వెంకట నారాయణమ్మ రాజ్యాంగ పీఠికను చదివి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, కలెక్టరేట్ ఏఓ రవికుమార్, సూపరింటెండెంట్ శ్రీనాథ్ మరియు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ శ్రీధర్ రావు, డీఈఓ సుధాకర్, సర్వశిక్షా అభియాన్ పీఓ లోకరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ

అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి : కాటసాని రామభూపాల్ రెడ్డి

పల్లె వెలుగు (ఓర్వకల్లు) : రానున్న పంచాయతీ ఓర్వకల్లు మండలంలోని చింతలపల్లె, పాలకొలను





ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న రాజకీయ, ఎన్నికల పరిస్థితులపై స్థానిక నాయకులతో చర్చించి పలు సూచనలు చేశారు.
ఈ సమావేశంలో కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలవాలని సూచించారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులన్నీ పరస్పర సమన్వయంతో ఎన్నికల బరిలో ముందుకు సాగుతూ గ్రామస్థాయిలో పార్టీ బలాన్ని చాటాలని దిశానిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమాల్లో చింతలపల్లె, పాలకొలను గ్రామాలకు చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో 24 గంటల తాగునీటి సరఫరా ప్రాజెక్టుపై,,,,,

- ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి సమీక్ష,,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 26



ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలో చేపడుతున్న తాగునీటి పైప్‌లైన్ ప్రాజెక్టు పనుల పురోగతిపై ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మున్సిపల్ వార్డుల్లో జరుగుతున్న పైప్‌లైన్ పనుల పురోగతి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రాజెక్టు పూర్తి చేయాల్సిన గడువుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం జరగకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి 14వ వార్డులోని మైనారిటీ కాలనీ, శక్తి నగర్ ప్రాంతాలను సందర్శించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పైప్‌లైన్ పనులను పరిశీలించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, పనుల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించి త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రతి ఇంటికీ 24 గంటల నిరంతర తాగునీటి సరఫరా అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టామని, ప్రజలకు ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచాని సునీత, వైస్ చైర్మన్ తురేగల్ నజీర్ ఆహ్మద్, వార్డు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



కత్తెర గుర్తుకు ఓటు వేయండి గ్రామ అభివృద్ధి చేస్తా

సర్పంచ్ అభ్యర్థి డబ్బా ఈరన్న,,,,,,

నందవరం పల్లె వెలుగు నవంబర్ 26 నందవరం మండల పరిధిలోని కనక వీడు గ్రామానికి టిడిపి పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి డబ్బా ఈరన్న గురువారం ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా గెలిపించాలని గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు,సంక్షేమానికి కృషి చేస్తానని ఒక్కసారి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కానాల గ్రామంలో పోలింగ్ కేంద్రాల వద్ద

మున్సిపల్ చైర్మన్ ఓటర్లకు ప్రలోభాలు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల నియోజకవర్గం నంద్యాల మండలం కానాల గ్రామంలో నంద్యాల మున్సిపల్ చైర్మన్ ఏదేచగా ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచారం నిర్వహిస్తున్న పోలీసు అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వైసిపి నాయకులను ఎక్కడికి వెళ్లకుండా స్థానికులు మాత్రమే ఉండాలన్న ఆంక్షలు నంద్యాల మున్సిపల్ చైర్మన్ కు వర్తించవా అంటూ పోలీసులపై వైసీపీ నాయకులు మండిపడుతున్నారు. కూటమి నాయకులకు ఒక న్యాయం ప్రతిపక్ష నాయకులకు ఒక న్యాయమా అంటూ గ్రామాలలో నాయకులు చర్చించుకుంటున్నారు . వైసీపీ నాయకులను హౌస్ అరెస్టు చేసి నిర్బంధించడం సరైనది కాదని పోలీసులు తీరు మార్చుకోవాలన్నారు..



ఈదేమి ప్రజాస్వామ్యం?

ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు నిర్వహించడం, మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం మాత్రమే కాదు. పౌరులకు ప్రశ్నించే హక్కు, విమర్శించే స్వేచ్ఛ, తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేసే అవకాశం కల్పించడం కూడా ప్రజాస్వామ్యానికి ప్రాణాధారం. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు పౌరులను అనుమానితులుగా చూడటం, అసమ్మతిని దేశద్రోహంగా చిత్రించడం, విమర్శకుల గొంతులను అధికార బలంతో నొక్కేయడం ప్రజాస్వామ్య పాలన లక్షణాలు కావు. అవి నిరంకుశ పాలనకు స్పష్టమైన సంకేతాలు. దేశంలో ప్రస్తుతం నెలకొంటున్న పరిస్థితులు ఈ ప్రమాదకరమైన ధోరణిని మరోసారి గుర్తుచేస్తున్నాయి.

సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న ఒక వీడియోలోని సమాచారం ప్రకారం, సిటిజెన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ (సీజేపీ) సహ కన్వీనర్ సౌరభ్ దాస్ లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా ఢిల్లీ విమానాశ్రయంలోనే అడ్డుకున్నట్లు తెలుస్తోంది. ఆయన ప్రయాణాన్ని ఎందుకు నిరోధించారు? ఏ చట్టపరమైన కారణంతో నిర్బంధించారు? సంబంధిత అధికారులు లిఖితపూర్వకంగా ఏ వివరణ ఇచ్చారు? అనే వివరాలు ప్రజలకు స్పష్టంగా తెలియాలి. కేవలం విమర్శకుడనే కారణంతో ఒక పౌరుడి అంతర్జాతీయ ప్రయాణాన్ని అడ్డుకునే అధికారం ప్రభుత్వానికి ఉందా? అన్నది కీలకమైన ప్రశ్న.

ఈ ఘటనలో మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, దాస్ తన పాస్‌పోర్ట్‌ను ఇమ్మిగ్రేషన్ తనిఖీ సమయంలో ఫ్లాగ్ చేసినట్లు వెల్లడించారు. ఆయనను ఏ కారణంతో అడ్డుకున్నారో, ఏ సంస్థ ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నారో అధికారికంగా స్పష్టత రాలేదు. ఆయన ఆహ్వానం ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి కాకుండా, దానితో అనుబంధం లేని స్వతంత్ర విద్యార్థి చర్చా సంస్థ అయిన ఆక్స్‌ఫర్డ్ యూనియన్ నుంచి వచ్చినట్లు వార్తా కథనాలు పేర్కొంటున్నాయి. ఈ తేడాను గుర్తిస్తూనే, ఒక వ్యక్తి విదేశాలకు వెళ్లకుండా నిరోధించడానికి ఉపయోగించిన అధికారిక కారణాన్ని ప్రభుత్వం వెల్లడించాల్సిన బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పకోలేదు. ప్రభుత్వానికి ఒక వ్యక్తి ప్రయాణాన్ని చట్టబద్ధంగా నిరోధించే అధికారం కొన్ని పరిస్థితుల్లో ఉండవచ్చు. దేశ భద్రత, నేర విచారణ లేదా చట్టబద్ధమైన ఇతర కారణాలు అందుకు ఆధారాలు కావచ్చు. కానీ ఆ అధికారం ప్రభుత్వ పెద్దల వ్యక్తిగత అసహనానికి, రాజకీయ కక్షసాధింపునకు, విమర్శకులను భయపెట్టడానికి ఉపయోగించే ఆయుధం ఎంత మాత్రం కారాదు. కారణం చెప్పకుండా పౌరుడి ప్రయాణ స్వేచ్ఛను హరించడం రాజ్యాంగబద్ధ పాలనలో ఆమోదయోగ్యం కాదు. భారత రాజ్యాంగంలోని 19వ అధికరణం భావప్రకటనా స్వేచ్ఛకు, సంచార స్వేచ్ఛకు రక్షణ కల్పిస్తుండగా, 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛకు భరోసా ఇస్తుంది. ఈ హక్కులను కాలరాసే ప్రతి చర్య న్యాయపరిశీలనకు లోబడి ఉండాలి.మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే గొంతులపై అసహనం పెరుగుతోందన్న విమర్శలు నిరంతరం విశ్వవ్యాప్తంగా వినిపిస్తున్నాయి. జర్నలిస్టులు, విద్యార్థులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు, మానవ హక్కుల సంఘాలు ప్రశ్నలు సంధిస్తే వారిని దేశ వ్యతిరేకులుగా ముద్రవేయడం, పోలీసు కేసులు పెట్టడం, దర్యాప్తు సంస్థలతో వేధించడం, సభలు, సమావేశాలకు అనుమతులు నిరాకరించడం వంటి చర్యలు ప్రజాస్వామ్య వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరమైతే ప్రజాస్వామ్యంలో పౌరుడి పాత్ర ఏమిటి? పాలకుల నిర్ణయాలకు చప్పట్లు కొట్టడం మాత్రమే దేశభక్తి అవుతుందా? అధికారాన్ని ప్రశ్నించని సమాజం ప్రజాస్వామ్య సమాజం కాదు; అది భయంతో బతికే బానిస సమాజం.

ఒకవేళ ప్రభుత్వానికి ఆయనపై ఏదైనా అభ్యంతరం ఉంటే, దానికి సంబంధించిన ఆధారాలను వెల్లడించాలి. చట్టబద్ధమైన ఉత్తర్వు ఉంటే దానిని బహిర్గతం చేయాలి. న్యాయస్థానంలో సమర్థించుకోగల కారణం ఉండాలి. కానీ ఎలాంటి వివరణ లేకుండా విమానాశ్రయంలో అడ్డుకోవడం, పాస్‌పోర్టును ఫ్లాగ్ చేయడం, వ్యక్తిని అనిశ్చితిలోకి నెట్టడం అధికార దుర్వినియోగంపై తీవ్రమైన అనుమానాలకు తావిస్తోంది. ముఖ్యంగా అక్టోబర్‌లో కూడా దాస్‌ను ఢిల్లీ విమానాశ్రయంలో అడ్డుకున్నట్లు వార్తలు రావడం ఈ వ్యవహారంపై మరిన్ని ప్రశ్నలను లేవనెత్తుతోంది.

ఇక్కడ మోదీ ప్రభుత్వానికి ఒక సూటి ప్రశ్న. దేశంలో ప్రభుత్వాన్ని విమర్శించే వ్యక్తి విదేశాలకు వెళ్లి తన అభిప్రాయాలను వెల్లడిస్తే దేశ ప్రతిష్ఠకు భంగం కలుగుతుందా? దేశ ప్రతిష్ఠ అనేది పాలకుల ప్రశంసలతో పెరగదు. విమర్శలను సహించే ప్రజాస్వామ్య సంస్కృతితో పెరుగుతుంది. ఆక్స్‌ఫర్డ్ యూనియన్ వంటి అంతర్జాతీయ వేదికలపై భారత యువత, రాజకీయ పరిణామాలు, ప్రజాస్వామ్య సమస్యల గురించి చర్చించడం నేరమెలా అవుతుంది? భారతదేశంలో సమస్యలున్నాయని ప్రపంచానికి తెలిస్తే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడాలి? సమస్యలను పరిష్కరించకుండా వాటిని బయటపెట్టే గొంతులను మూయించడం ఏ రకమైన దేశభక్తి?

ప్రధాని మోదీ విదేశీ పర్యటనల్లో భారత ప్రజాస్వామ్య గొప్పతనాన్ని ప్రపంచానికి చాటుతుంటారు. కానీ దేశంలోనే ప్రభుత్వాన్ని ప్రశ్నించే పౌరుల స్వేచ్ఛకు సంకెళ్లు పడితే ఆ ప్రచారానికి అర్థమేమిటి? ప్రజాస్వామ్యానికి అసలైన పరీక్ష పాలకులకు అనుకూలమైన గొంతులకు ఇచ్చే స్వేచ్ఛలో కాదు; తమను తీవ్రంగా విమర్శించే గొంతులను ఎంతవరకు సహించగలుగుతున్నారన్నదానిలో ఉంది.

విమర్శకులను అడ్డుకోవడం ద్వారా వారి ఆలోచనలను అడ్డుకోలేరు. విమానాశ్రయంలో (సీజేపీ) సహ కన్వీనర్ సౌరభ్ దాస్ నునిలిపివేయవచ్చు కానీ ఆయన లేవనెత్తిన ప్రశ్నలను దేశ సరిహద్దుల వద్ద నిలిపివేయలేరు. భయంతో నిశ్శబ్దం చేయించిన గొంతులు ఏదో ఒకరోజు మరింత బలంగా ప్రతిధ్వనిస్తాయి. ప్రజాస్వామ్యం పాలకుల ప్రైవేటు ఆస్తి కాదు. రాజ్యాంగం వారు ప్రసాదించిన భిక్ష కాదు. అది ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కు. ఆ హక్కులను కాలరాసే అధికారం ఏ ప్రభుత్వానికీ లేదు. ప్రశ్నించే పౌరుడిని శత్రువుగా చూసే పాలన ప్రజాస్వామ్యం కాదు. అది ప్రజాస్వామ్యం ముసుగులో సాగించే నియంతృత్వ అధికారయుత దురహంకారమే అవుతుంది!

రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఎన్డీఏ ప్రభుత్వం

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు



పల్లె వెలుగు:- కర్నూల్ ప్రతినిధి నవంబర్ 26 ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది బోయ క్రాంతి నాయుడు అభిప్రాయపడ్డారు.77వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మితమైన భారత దేశంలో రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతూ కనీస హక్కులైన ప్రాథమిక హక్కులను హరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని క్రాంతి నాయుడు ఆరోపించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు గురువారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంవిధాన్ రక్షా మార్చ్ కార్యక్రమం జరిగినది. పార్టీ కార్యాలయం నుండి స్థానిక పాత బస్టాండ్ నందలి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వరకు సంవిధాన్ రక్షా మార్చ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది బోయ క్రాంతి నాయుడు ఆధ్వర్యంలో జరిగినది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం క్రాంతి నాయుడు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మితమైన దేశంలో ఓటు చోరీ జరుగుతుందని సీట్ చోరీ జరుగుతుందని ప్రతి అంశం పైన ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న ఎన్డీఏ ప్రభుత్వం గద్దె దిగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ప్రతి విషయం పైన పోరాడుతూ దేశ ప్రజల పక్షాన నిలిచారని ఈ సందర్భంగా నేడు సంవిధాన్ రక్షా మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఎన్డీఏ కూటమి చేసే ప్రజావ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ ఎండ గడుతూ వస్తుందని ప్రాథమిక హక్కులు కోల్పోతున్న ఈ క్రమంలో మన రాజ్యాంగాన్ని మనం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దేశవ్యాప్తంగా సంవిధాన్ రక్షా మార్చ్ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతుందని ప్రతిచోట అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని దేశ ప్రజలకు ఇచ్చిన హక్కులను కొనసాగించాలని హక్కుల కోసం ప్రతి ఒక్కరూ గలం వినిపించాలని మార్చ్ ను చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ అధినాయకులు రాహుల్ గాంధీ శ్రీమతి సోనియా గాంధీ మల్లికార్జున ఖర్గే ప్రియాంక గాంధీ పిలుపునిచ్చిన ప్రతి అంశాన్ని కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు తెలియజేస్తూ రాజ్యాంగ పరిరక్షణకు ర్యాలీలో మనందరం భాగస్వాములు అవుదామని క్రాంతి నాయుడు గారు పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబుమాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశాలలో భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని అన్ని దేశాల రాజ్యాంగాలను వడబోసి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులకు భారత రాజ్యాంగాన్ని నిర్మించారని సామాన్య మానవుడు దేశాన్ని పాలిస్తున్నారంటే అది అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం వల్లనేనని కానీ నేటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతుందని సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు, ఎపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మీసాల సుమలత, జిల్లా జిల్లా మహిళా కాంగ్రెస్ భాగ్యలక్ష్మి, గోనెగండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముల్లా కాసిం వలి, క్రిష్ణగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎం చిన్నస్వామి, ఐ ఎన్ టి యు సి సిటి అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం, శశిధర్,ఆదోని నిస్సార్ అహ్మద్, ముస్తఫా, రామాంజనేయులు, శేషాద్రి, గూడూరు బాబు మొదలగు వారు పాల్గొన్నారు.

శ్రీ చౌడేశ్వరి దేవస్థానానికి భక్తుల విరాళం



బనగానపల్లె , నవంబర్ 26, పల్లెవెలుగు మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి బెంగుళూరులోని కె.ఆర్. పురం కు చెందిన మోతుకూరు రామకృష్ణ ఆయన సతీమణి మునెమ్మ , వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ"65,000/- ల చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు గురువారం అందచేశారు.

ఇష్టంతో చదివితే విజయం సాధించవచ్చు

బనగానపల్లె , నవంబర్ 26, పల్లెవెలుగు ఇష్టంతో చదివితే విజయం సాధించవచ్చు అని శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద ఆచారి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జే ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బ్రహ్మానంద చారి మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే మంచిర్యాంకులు సాధించవచ్చున్నారు. ప్రణాళిక బద్ధంగా లక్ష్యసాధన తో కృషి చేయడం ప్రతి ఒక్క విద్యార్థి అలవాటు చేసుకోవాలన్నారు. చదువుకునే వయసులో చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని ,ప్రతి ఒక్కరు సూర్యోదయానికంటే ముందుగా నిద్ర లేవాలన్నారు. ఇంచార్జి హెచ్ఎం ఎం నారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ, సినిమాలు పక్కన పెట్టాలని చదువుకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి ,కుమార్ బాబు యాదవ్, మునిర్ హామ్మద్ ,ప్రజ్వన , ఎన్సీ శ్రీనివాసులు, కరెంట్ రాజు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమం నకు హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రెడ్డి



బనగానపల్లె, నవంబర్ 26,పల్లెవెలుగు బనగానపల్లె మండలం నందవరం గ్రామం నందవరీక బ్రాహ్మణ సత్రం నందు బనగానపల్లె మండలం నందవరం గ్రామానికి చెందిన పాణ్యం దశరథ రామిరెడ్డి కుమారుడు వివాహానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు పి. ఎల్.తులసీశ్వర రెడ్డి,పి. ఎల్.శివలింగారెడ్డి, బుచ్చి చిన్న ఓబుల్ రెడ్డి,గోపాల్ రెడ్డి,పి. ఎల్ నరసింహ రెడ్డి, యాగంటిపల్లె బండి బ్రహ్మానంద రెడ్డి, నందవరం ఎంపీటీసీ 1 ఈడిగ చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

బిసి రాజారెడ్డి ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ పునఃప్రారంభం

= బనగానపల్లె - బేతంచర్ల రహదారిలోని అయ్యప్ప స్వామి గుడి వద్ద ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను పునఃప్రారంభించిన బీసీ రాజారెడ్డి
= రోడ్డు పనుల వల్ల గత కొన్ని రోజులుగా ఆగిన వాటర్ ప్లాంట్

బనగానపల్లె, నవంబర్ 26,పల్లెవెలుగు బనగానపల్లె - బేతంచర్ల రహదారిలోని అయ్యప్ప స్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన బిసి రాజారెడ్డి ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ పునఃప్రారంభించారు. ఆర్ అండ్ బి ప్రధాన రహదారిలో జరుగుతున్న రోడ్డు పనుల దృష్ట్యా గత కొన్ని రోజులుగా వాటర్ ప్లాంట్ మూసివేయడం జరిగింది. రోడ్డు పనులు పూర్తి కావడంతో మళ్లీ తిరిగి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించినట్లు బిసి రాజారెడ్డి తెలిపారు. పట్టణ ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



ఆదరించండి...మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి

మహానంది, పల్లె వెలుగు సర్పంచ్ అభ్యర్థిని షేక్ కరిష్మాను ఆదరించి బుట్ట గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వైయస్సార్సీపీ నేత,రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కొండా మధుసూదన్ రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో రెండవ రోజు వైయస్సార్సీపి పార్టీ అభ్యర్థి షేక్ కరిష్మాకు బుట్ట గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు.ఒక్కసారి తమకు అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నేతలు గజ్జ పెద్ద ఫకీరయ్య, గజ్జ పెద్ద రామసుబ్బయ్య, బోజ్జయ్య, తదితరులు పాల్గొన్నారు.



శ్రీశైలం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా
కలిసిన జిల్లా పరిషత్ చైర్మన్



బనగానపల్లె, నవంబర్ 26, పల్లెవెలుగు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని నంద్యాల జిల్లా పరిషత్ చైర్మన్ షేక్ బుర్హానుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిశారు గురువారం ఆత్మకూరులో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎన్నికైన షేక్ బుర్హానుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ను అందజేశారు ఇచ్చారు. ఈ సందర్భంగా షేక్ బుర్హానుద్దీన్ మాట్లాడుతూ తనను జిల్లా పరిషత్ చైర్మన్ గా చేసేందుకు సహకరించిన జిల్లాలోని అందరు ఎమ్మెల్యేలను కలిసి అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్ ,ఎమ్మెల్యేల సహకారం వలనే తనకు జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎన్నికయ్యానని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్ కు, జిల్లా మంత్రులు ,ఎమ్మెల్యేలకు , సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

రెబల్ టిడిపి అభ్యర్థి కాకర్లయువరేఖ

-ఎమ్మెల్యేబలపరిచిన టిడిపి అభ్యర్థి పై ఘన విజయం

అభినందనలు తెలిపిన బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు కూటమి నాయకులు

దొర్నిపాడు నవంబర్ 26 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని బురారెడ్డి పల్లె గ్రామంలో గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో రెబల్ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన కాకర్ల యువరేఖ ఎమ్మెల్యేబలపరిచిన టిడిపి అభ్యర్థి పైభారీ మెజార్టీతో ఘన విజయంసాధించారు, బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచిమధుకూటమినాయకులమద్దతుతో గెలుపొందిన కాకర్ల యువరేఖ,పదివార్డులను సొంతం చేసుకుని 1087 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించినయువరేఖకు జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు యువరేఖవిజయం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు, నా గెలుపుతో పాటు వార్డు మెంబర్ల విజయానికి కూడా కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కాకర్ల యువ రేఖ అభినందనలు తెలియజేశారు

అమ్మ హాస్పిటల్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు పట్టణంలోని మాధవి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'అమ్మ హాస్పిటల్' గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని విభాగాలను పరిశీలించి, ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆసుపత్రి యాజమాన్యానికి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

రాజ్యాంగ పీఠికను పఠించిన వైద్యులు, సిబ్బంది

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) డయాగ్నస్టిక్ బ్లాక్‌లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు డాక్టర్ ఎం.వి. కిరణ్ కుమార్, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ పి. పద్మజ, డాక్టర్ వి. పద్మజల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పీఠిక పఠన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది భారత రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠించారు. రాజ్యాంగంలోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడేందుకు తమ నిబద్ధతను చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని, పౌరుల హక్కులు, బాధ్యతల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అధికారులు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి

మహానంది, పల్లె వెలుగు ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని



కూటమి నేతలు నల్లబోతుల మల్లికార్జున, పాశం శ్రీనివాసులు పేర్కొన్నారు.గురువారం మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో రెండవ రోజు సర్పంచ్ అభ్యర్థిని ఉత్తూరి నాగలక్ష్మితో కలిసి మంచం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. అవకాశం ఇచ్చి తనను గెలిపిస్తే ఆర్ఎస్ గాజుల పల్లె గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, మహిళలు పాల్గొన్నారు.

ఎందరికో స్ఫూర్తి నింపుతున్న నల్లమిల్లి వెంకన్న బాబు అన్నదాన సేవా కార్యక్రమాలు

త్వరలోనే ప్రత్యేక సేవా ట్రస్ట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్న... నల్లమిల్లి వెంకన్న బాబు

రాజమండ్రి, నవంబర్ 26 పల్లె వెలుగు:- ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి



లేదనే సంకల్పంతో ఎన్ వీ బీ వెంచర్స్ ప్రతినిధి నల్లమిల్లి వెంకన్నబాబు చేపట్టిన అన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది. అయ్యప్ప భవానీ దీక్షాధారులకు ప్రతిరోజూ అన్నప్రసాదం అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ సేవా కార్యక్రమం గురువారం నాటికి 32వ రోజుకు చేరుకోవడం విశేషం. ఆధ్యాత్మిక భావనతో పాటు సేవా దృక్పథాన్ని మేళవిస్తూ ఆయన చేస్తున్న ఈ ప్రయత్నం భక్తుల అభినందనలు అందుకుంటోంది. రాయుడుపాకలు



దిగ్విజయంగా 32వ రోజు అయ్యప్ప స్వాములకు భిక్ష

పరిసర గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు భవానీ దీక్షాధారులతో పాటు ఇతర దైవ దీక్షలు స్వీకరించిన భక్తులకు ఈ అన్నప్రసాద వితరణ ఎంతో ఉపయోగకరంగా మారింది. దీక్షా నియమాలు పాటిస్తూ మాల ధరించిన భక్తులకు ప్రతిరోజూ ఉదయం మధ్యాహ్నం సాయంత్రం వేళల్లో భిక్ష అన్నప్రసాదం అందిస్తున్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్నప్రసాదం స్వీకరించేలా నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. గత ఐదేళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆరో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో నల్లమిల్లి వెంకన్నబాబు ఈ 41 రోజుల అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే 31 రోజులు పూర్తి చేసుకోవడం సేవా కార్యక్రమం పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తోంది. అన్నదానం కేవలం ఆకలి తీర్చడమే కాకుండా ఆధ్యాత్మిక సేవలో భాగస్వాములయ్యే గొప్ప అవకాశమని ఈ కార్యక్రమం చాటిచెబుతోంది. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలనే ఉద్దేశంతో త్వరలో ప్రత్యేక ట్రస్ట్ ను ఏర్పాటు చేయనున్నట్లు నల్లమిల్లి వెంకన్నబాబు వెల్లడించారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత సంకల్పంతో ప్రారంభమైన ఈ అన్నదాన యజ్ఞం నిరంతర సేవకు నిదర్శనంగా నిలుస్తూ ఇతరులకు కూడా స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది

రాజమండ్రి జిఎంసిలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

రాజమహేంద్రవరం, నవంబర్ 26పల్లె వెలుగు:- స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల జీ ఎం సీ నందు



వైద్య విద్యార్థులతో రాజ్యాంగ పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. రాజు

ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. రాజు అధ్యక్షతన గురువారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత విశిష్టమైనదని కుల మత ప్రాంత వర్గ లింగ వివక్షతలకు తావులేకుండా ప్రతి పౌరునికి స్వేచ్ఛ సమానత్వం న్యాయం కల్పించే గొప్ప లక్ష్యంతో రూపొందించబడిందని పేర్కొన్నారు. సుమారు మూడు సంవత్సరాల పాటు మేధోమథనం చేసి రూపొందించిన రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులతో పాటు విధులను కూడా సక్రమంగా నిర్వర్తించడమే నిజమైన దేశసేవ అని తెలిపారు. తోటి వారికి సహాయపడటం సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా దేశ ప్రగతికి సహకరించాలని నేటి విద్యార్థులే రేపటి పౌరులని దేశ గౌరవాన్ని ఇనుమడింపజేసేలా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ దేశ అభ్యున్నతి ప్రతి పౌరుడి బాధ్యత అని తమ విద్యుక్త ధర్మాలను నిబద్ధతతో నిర్వర్తించినప్పుడే నిజమైన దేశభక్తిని చాటుకున్నవారమవుతామని తెలిపారు. ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని తమ హక్కులతో పాటు ఇతరుల హక్కులను గౌరవించాలని హితవు పలికారు. సామాజిక శాస్త్రోపన్యాసకులు టి.పి. శాస్త్రి మాట్లాడుతూ రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు రాజ్యాంగ పరిషత్తు సభ్యుల సేవలను స్మరించుకోవాలన్నారు. భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రకటిస్తూ ఉన్నత విలువలకు ప్రాధాన్యతనిచ్చిందని వివరించారు. అనంతరం అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పారిశుధ్య సిబ్బంది వైద్య విద్యార్థులతో రాజ్యాంగ పీఠికను సామూహికంగా చదివించి దేశ సమగ్రత ఐక్యత ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు

పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ పారిశుధ్యంపై లేదని ప్రజల ఆగ్రహం

సూళ్లూరుపేట, నవంబర్ 26 పల్లె వెలుగు:-



మున్సిపాలిటీ పరిధిలోని ఝాన్సీ నగర్ కాలనీలో పారిశుధ్య వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గత వారం రోజులుగా మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది కాలనీ వైపు రాకపోవడంతో వీధులన్నీ చెత్తకుప్పలతో నిండిపోయాయి. చెత్త పేరుకుపోయి కుళ్లిపోతుండటంతో భరించలేని దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో స్థానికులు ఇళ్లలో ఉండలేక రోడ్లపైకి రాలేక గురువారం తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఒకవైపు స్వచ్ఛత పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెబుతుండగా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. వారం రోజులుగా చెత్త బండ్లు రాకపోవడంతో ఇళ్లలోని చెత్తను ఎక్కడ పారవేయాలో తెలియక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తపై పందులు వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ చెత్తను మరింతగా చిందరవందర చేస్తున్నాయి. చెత్త నిల్వ ఉండటంతో దోమలు ఈగల బెడద విపరీతంగా పెరిగిపోయింది. చలికాలం నేపథ్యంలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం పొంచి ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు వృద్ధులు అనారోగ్యాల బారిన పడే పరిస్థితి నెలకొంది. ఇంటి పన్నులు చెత్త పన్నులు వసూలు చేయడంలో చూపిస్తున్న వేగం కనీసం వీధుల్లో చెత్త ఎత్తడంలో ఎందుకు చూపించడం లేదని ఝాన్సీ నగర్ నివాసితులు మున్సిపల్ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కాలనీలోని చెత్తను పూర్తిగా తొలగించాలని బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

కూటమి అభ్యర్థులను గెలిపించాలి, జ్యోతుల నవీన్

జగ్గంపేట, నవంబర్ 26పల్లె వెలుగు:- గ్రామపంచాయతీ ఎన్నికలలో



కూటమి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాండ్రంకి సురేఖ రాంబాబు, 18 మంది వార్డు సభ్యుల గెలుపు కోసం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ గురువారం జగ్గంపేట గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని పలు వీధులలో ఇంటింటికి తిరుగుతూ మంచం గుర్తుకు ఓటు వేసి పాండ్రంకి సురేఖ రాంబాబును, వార్డు సభ్యులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేట గ్రామాన్ని కోట్లాది రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. రాబోయే రెండున్నర సంవత్సరాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామంలో మిగిలి ఉన్న సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు, వీధి లైట్లు వంటి అన్ని మౌలిక వసతులను కల్పించడంతో పాటు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలందరూ మంచం గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జీనుమణి బాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, నండ్ల చిరంజీవి, బోండా రాజేష్, దుర్గపు ప్రకాష్, 18 వార్డుల వార్డు సభ్యులు పాల్గొన్నారు

గండేపల్లి సమగ్రాభివృద్ధికి కూటమికి
అండగా నిలవండి

గండేపల్లి, నవంబర్ 26 పల్లె వెలుగు:- తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి పార్టీలు బలపరిచిన టిడిపి సర్పంచ్ అభ్యర్థి బొల్లం రెడ్డి రామకృష్ణకు, 14 మంది వార్డు సభ్యులకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార సభకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా, క్లస్టర్ ఇంచార్జిగా పనిచేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న నమ్మకమైన నాయకుడు బొల్లం రెడ్డి రామకృష్ణ అని కొనియాడారు. సర్పంచ్ అభ్యర్థి బొల్లం రెడ్డి రామకృష్ణకు కత్తెర గుర్తుపై, 14 మంది వార్డు సభ్యులకు వారి గుర్తులపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బొల్లం రెడ్డిని సర్పంచ్‌గా గెలిపిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గండేపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. గతంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే పదవులు అనుభవించిన వారు, రెండుసార్లు సర్పంచ్‌గా పనిచేసిన ప్రస్తుత అభ్యర్థి గ్రామానికి ఏం చేశారని ప్రశ్నించారు. ఈ సభలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, వైస్ ఎంపీపీ కందుల చిట్టిబాబు, ఎంపీటీసీ దారా శాషరత్నం, శివాలయం చైర్మన్ చాగంటి సత్యనారాయణ, గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లిన వేణు తదితరులు పాల్గొన్నారు

కుమారుడి పుట్టినరోజు వేళ సిరివెళ్లి సుబ్రమణ్యం దంపతుల బృహత్తర అన్నదాన సేవలు

కొయ్యలగూడెం, నవంబర్ 26 పల్లె వెలుగు:- అయ్యప్ప మండల దీక్షల నేపథ్యంలో కొయ్యలగూడెం స్థానిక ఆలయ ప్రాంగణంలో గురువారం నిత్య అన్నదాన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. 46 రోజుల పాటు కొనసాగుతున్న ఈ పవిత్ర అన్నదాన కార్యక్రమంలో భాగంగా అంకాల గూడెం వాస్తవ్యులు సిరివెళ్లి సుబ్రమణ్యం దంపతులు తమ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం స్వాములకు, భక్తులకు అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. భక్తుల రద్దీకి



అనుగుణంగా మండల దీక్షలో ఉన్న స్వాములకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్నదాన శిబిరంలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆర్థిక తోడ్పాటు అందించడం ఎంతో అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, స్థానికులు ప్రసాదాన్ని స్వీకరించగా, ఆలయ ప్రాంగణం స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సేవకు సహకరించిన దాతల కుటుంబ సభ్యులపై అయ్యప్ప స్వామి ఆశీస్సులు నిండుగా ఉండాలని నిర్వాహకులు, స్వాములు ఆకాంక్షించారు

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే మన భవిష్యత్తుకు భరోసా

పాములపాడు, నవంబర్ 26 పల్లె వెలుగు:-77వ



భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజాసంఘాల నాయకులు కలబండి అంకన్న, నల్లమల అబ్రహం, కే.దేవభక్తుడు ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి భారీ గజమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి జన్నింగ్స్ తిరస్కరించడంతో, విధిలేని పరిస్థితుల్లో రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజుల పాటు రాత్రింబవళ్లు శ్రమించి 395 ఆర్టికల్స్ తో రాజ్యాంగాన్ని రూపొందించారని గుర్తు చేశారు. 1949 నవంబర్ నెలలో రాజ్యాంగాన్ని ఆమోదించినా, 1930 జనవరి పూర్ణ స్వరాజ్ తీర్మానానికి గుర్తుగా 1950 జనవరి నెలలో గణతంత్ర దినోత్సవంగా ప్రకటించి అమలులోకి తెచ్చారని వివరించారు. అంబేద్కర్ కల్పించిన 69 ఆర్టికల్స్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాథమిక హక్కులు, రక్షణలు లభించాయని తెలిపారు. అయితే 77 ఏళ్లు గడిచినా పాలకుల నిర్లక్ష్యం వల్ల రాజ్యాంగ పీఠికలోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అమలుకు నోచుకోక దేశంలో నిరుద్యోగం, అవినీతి, దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ప్రమాదంలో ఉన్న రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి ప్రజలందరూ ప్రతిన పూని ప్రజా ఉద్యమానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.స్వామన్న, పి.లాజరస్, ఎస్.గాబ్రియేలు, వి.రామకృష్ణుడు, ఎం.వెంకట రమేష్, ఎం.కర్ణ, బొల్లెద్దుల మోహన్, జె.శ్రీనివాసులు, కనకం మర్రిస్వామి, బాల యేసు, జీ.సాయి కృష్ణ, కానిస్టేబుల్ ఎన్.మోహన్ కుమార్ చౌదరి, ప్రభుత్వ జూనియర్ కళాశాల భాస్కర్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

కురుకుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు, నవంబర్ 26 పల్లె వెలుగు:- ప్రతి



ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని ఆత్మకూరు మండలంలోని కురుకుంద గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జీ ప్రధానోపాధ్యాయురాలు జగదీశ్వరీ అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజుల పాటు అరవై దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారత రాజ్యాంగాన్ని రచించారని గుర్తు చేశారు. విద్యార్థులు చదువుతో పాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని, బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని జగదీశ్వరీ పిలుపునిచ్చారు. మహనీయుల జీవిత చరిత్రలను చదివి వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రతి ఇంటిలో భారత రాజ్యాంగం పుస్తకం ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జవహర్ నాయక్, రవి, మురళీ నాయక్, మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు

అన్నదాన పథకానికి బెంగళూరు భక్తుల విరాళం



ర్యాలి, నవంబర్ 26 పల్లె వెలుగు:- ప్రముఖ పుణ్యక్షేత్రమైన ర్యాలి జగన్మోహిని కేశవ మరియు గోపాల స్వామి వారి నిత్య అన్నదాన పథకం నిమిత్తం బెంగళూరు వాస్తవ్యులు కే. శ్రీరంగ రామానుజం, వెంకటలక్ష్మి దంపతులు గురువారం రూ.5,116 రూపాయలను విరాళంగా సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన దాతలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారికి అన్నదాన విరాళం నగదును అందజేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి తమ వంతు ఆర్థిక సహకారం అందించడం ఎంతో ఆనందంగా ఉందని దాతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాతలకు వేద ఆశీర్వచనం అందజేయగా, కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. దాతల కుటుంబంపై స్వామివారి ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆలయ అధికారులు ఆకాంక్షించారు

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



యానాం, నవంబర్ 26 పల్లె వెలుగు:- భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని యానాంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎస్ఏఐ శిక్షణ కేంద్రంలో గురువారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక గోపాల్ నగర్ లోని అంబేద్కర్ భవన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి యానాం మాజీ వైస్ చైర్మన్ పెండెం ప్రకాష్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా యానాం కేంద్ర ఇన్చార్జి ఎన్. ఉదయ్ కుమార్, యానాం క్రీడా శాఖకు చెందిన పబ్బినీడి శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణం, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో దాని ప్రాముఖ్యతను క్రీడాకారులకు వివరించారు. రాజ్యాంగ స్ఫూర్తితో క్రీడాకారులు క్రమశిక్షణతో రాణించి దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం కోచ్‌లు, సిబ్బంది, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు

2,462 ఓట్ల మెజారిటీతో పిన్నమిరెడ్డి ఈశ్వరుడు ఘన విజయం

రాజమహేంద్రవరం రూరల్, నవంబర్ 26 పల్లె వెలుగు:- రూరల్ మండలంలోని కొలమూరు



పంచాయతీ ఎన్నికల ఫలితాలు గురువారం వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో ఓటర్లు రెండు భిన్నమైన తీర్పులు ఇవ్వడం స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. సర్పంచ్ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థి పిన్నమిరెడ్డి ఈశ్వరుడు 8,247 ఓట్లు సాధించగా, సమీప ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థి చెరుకూరి రామారావుకు 5,785 ఓట్లు లభించాయి. దీంతో ఈశ్వరుడు 2,462 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఇతర అభ్యర్థుల్లో కాటేరా గుర్తుకు 186, కత్తెర గుర్తుకు 28, నోటాకు 100 ఓట్లు నమోదు కాగా, 380 ఓట్లు చెల్లనివిగా తేలాయి. మొత్తం 14,726 ఓట్లు పోలయ్యాయి. మరోవైపు పంచాయతీలోని మొత్తం 18 వార్డుల్లో 12 స్థానాలను స్వతంత్ర అభ్యర్థులు కైవసం చేసుకోగా, కూటమి బలపర్చిన అభ్యర్థులు ఆరు వార్డులకే పరిమితమయ్యారు. ముఖ్యంగా చెరుకూరి రామారావు బలపర్చిన వార్డు సభ్యులు 11 స్థానాల్లో విజయం సాధించడం విశేషం. వార్డుల స్థాయిలో రామారావుకు మద్దతుగా నిలిచిన ఓటర్లు, సర్పంచ్ ఎన్నికలో మాత్రం ఈశ్వరుడికి పట్టం కట్టడం క్రాస్ ఓటింగ్ చర్చకు తెరలేపింది. కొంతమూరులో పంచాయతీ కార్యాలయం కొనసాగుతున్న నేపథ్యంలో, కొలమూరు గ్రామానికి చెందిన పిన్నమిరెడ్డి ఈశ్వరుడు మరోసారి విజయం సాధించడంతో స్థానికుల ఆకాంక్ష నెరవేరినట్లయింది

ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు.

మండలంలో 82% పైగా పోలింగ్

రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో



గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయం 6 గంటలకే చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లందరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రుద్రవరం మండలంలో 36,443 ఓటర్లు ఉండగా పురుషులు 14881, మహిళలు 15063 మొత్తం కలుపుకొని 29, నా కోసం హణఘు మండల944 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని మండలంలో 82.16% పోలింగ్ జరిగినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సమయంలో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. గ్రామాలలో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగియడంతో అటు ఎన్నికల అధికారులు ఇటు పోలీసులు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్నారు.

మీ ఇంటి ఆడబిడ్డగా మా అమ్మను ఆదరించి ఆశీర్వదించండి. ఒడ్డు వారి కుటుంబం ప్రచారం.

గడివేముల , పల్లె వెలుగు గడివేముల మండలం పెసరవాయి గ్రామ సర్పంచ్ ప్రచారంలో వారి కూతుళ్లు మీ ఇంటి ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న టీటీడీ సర్పంచ్ అభ్యర్థి ఒడ్డు



లక్ష్మి దేవి ని కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడివేముల మండలం పెసరవాయి గ్రామ కూటమి నేతలు వార్డ్ మెంబర్లతో కలిపి వారికి కేటాయించిన గుర్తులపైన ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కుటుంబ సభ్యులు ఇందులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు.గ్రామ ప్రజల ఆదరాభిమానాలతో సర్పంచ్ అభ్యర్థి లక్ష్మీదేవి ని సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే, గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం మీకు అందుబాటులో ఉంటూ, గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అన్నారు.మీ సమస్యలను నా సమస్యలుగా భావించి, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానన్నారు. కావున మీరు మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి మీ ఆశీర్వాదం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు రాఘవరెడ్డి, కూతుళ్లు ఒడ్డు ప్రశాంతి, ప్రవల్లిక,అనిత, బలేశ్వర్ రెడ్డి,వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

నెరవాడలో సర్పంచ్ అభ్యర్థి మాలే మౌనికకు మద్దతుగా ఇంటింటి ప్రచారం..

పాణ్యం నవంబర్ 26 పల్లె వెలుగు: మండలంలోని నెరవాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ



బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాలే మౌనికకు మద్దతుగా గ్రామ టీడీపీ నాయకుడు నూక అమరసింహారెడ్డి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కత్తెర గుర్తుపై ఓటు వేసి మాలే మౌనికను గెలిపించాలని కోరుతూ గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు.టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పలువురు నూక అమరసింహారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు.గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగుతున్నారు.

కత్తెర గుర్తుకు ఓటు వేయండి మాచపురం అభివృద్ధి కి కృషి చేస్తా.....

నందవరం పల్లె వెలుగు నవంబర్26 నందవరం మండల పరిధిలోని మాచపురం గ్రామానికి



వైఎస్ఆర్సిపి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి మాల రంగమ్మ గురువారం ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా గెలిపించాలని గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు,సంక్షేమానికి కృషి చేస్తానని ఒక్కసారి మంచం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com